ఏడు కొత్త పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయాలి

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
- పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్లకు సహాయకుడి ద్వారా వినతి

మాట్లాడుతున్న పుట్ట మధూకర్

పెద్దపల్లి, జనవరి 3 (నమస్తే తెలంగాణ): మంథని నియోజకవర్గంలో కొత్తగా ఏడు ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ (పీఏసీఎస్)లను ఏర్పాటు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తన సహాయకుడు రఘు ద్వారా జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు కోయ శ్రీహర్ష, రాహుల్ శర్మకు వినతి పత్రాలను పంపించారు. మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా పరిధిలో మూడు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో నాలుగు పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయాలని అందులో కోరారు. ఈ సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా పరిధిలోని మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో 80గ్రామాలకు కేవలం మూడు పీఏసీసీలు మాత్రమే ఉన్నాయ ని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని కాటారం, మహాదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హర్ మండలాల్లోని దాదాపుగా 90గ్రామాలకు నాలుగు పీఏసీఎస్‌లు మాత్రమే ఉన్నాయన్నారు. దీని వల్ల సహకార సేవలను నియోజకవర్గంలోని రైతులు పూర్తిగా పొందలేకపోతున్నారని తెలిపారు. రామగిరి మండలం కొత్తగా ఏర్పాటు కాగా 17 గ్రామాలు కమాన్‌పూర్ కోఆపరేటివ్ సొసైటీ కిందనే కొనసాగుతున్నాయని, కొత్తగా బేగంపేట పీఏసీఎస్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, సీతంపల్లి, రామకృష్ణాపూర్, జిల్లెల్లపల్లి గ్రామాలను కలుపుతూ కొత్తగా ఖమ్మంపల్లి పీఏసీఎస్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. అదే విధంగా మంథని మండలంలో 34గ్రామాలకు ఒకే ఒక్క ప్రాథమిక సహకార సంఘం ఉందని, గుంజపడుగులో ఒకటి, వెంకటాపూర్‌లో మరో పీఏసీఎస్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జయశంకర్ జిల్లా పరిధిలోని మంథని నియోజకవర్గంలో కొత్తగా పలిమెల మండలం ఏర్పాటు కాగా ఆ మండల పరిధిలోని 8గ్రామాలు ఇంకా మహాదేవపూర్ పీఏసీఎస్ క్రిందనే ఉన్నాయని ప్రత్యేకంగా పలిమెల పీఏసీఎస్‌ను ఏర్పాటు చేయాలని అదే విధంగా కాళేశ్వరంకు ప్రత్యేకంగా పీఏసీఎస్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాటారం మండలంలో 24గ్రామ పంచాయతీలకు ఒకే ఒక్క పీఏసీఎస్ ఉండడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, దామెరకుంట కేంద్రంగా కొత్తగా పీఏసీఎస్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా మహాముత్తారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు ఒకే ఒక్క పీఏసీఎస్ ఉందని, బోర్లగూడెం కేంద్రంగా కొత్తగా పీఏఎస్ఎస్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పీఏసీఎస్‌లు దూరంగా ఉండడం వల్ల రైతులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కలెక్టర్లు కొత్త పీఏఎస్‌ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం బేషజాలకు పోకుండా వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మంథని నియోజకవర్గానికి కొత్తగా ఏ పీఏసీఎస్‌లు ఇచ్చి సాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాఫీ విత్ టీచర్స్

పెద్దపల్లి, జనవరి3: కలెక్టరేట్‌లో శుక్రవారం కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించే ఉపాధ్యాయులు ప్రశంసనీయులన్నారు. విద్యార్థుల్లో ఆత్మన్యూనత భావాన్ని తొలగించి వారిలో విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యాచరణ

పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను కలెక్టర్ కోయ శ్రీహర్ష తన చాంబర్‌లో విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇక్కడ డీఈవో డీ మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పీఎం షేక్, అధికారులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు అందజేత

పెద్దపల్లి, జనవరి3: పెద్దపల్లి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శుక్రవారం అందించారు. కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

అవకాశమివ్వండి.. అండగా ఉండి పని చేస్తా

- నిరుద్యోగులు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి
- మంథనిలో బీఈడీ, డీఈడీ కళాశాలతో పాటు అగ్రి కల్చర్ కోర్సులు ఏర్పాటు చేయిస్తా
- పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

మంథని, డిసెంబర్ 2: ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పోటీలో ఉన్న తనను పట్టభద్రులు ఓటు ద్వారా ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే.. వారి కష్ట సుఖాల్లో అండగా ఉండి పని చేస్తానని అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా మంథనిలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. న్యాయవాదులు, పలు పాఠశాలల టీచర్లతో పాటు పట్టభద్రులను ప్రత్యేకంగా కలిశారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం స్థానిక ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేలా మారుతి అధ్యక్షతన మంథని నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయగా, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి మాట్లాడారు. నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలను చేపడుతున్నానన్నారు. బీఈడీ పూర్తి చేసిన 450 మంది అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించడంతో పాటు స్టడీ మెటీరియల్ సైతం అందించానని చెప్పారు. నిజామాబాద్‌లో విద్యార్థుల కోరిక మేరకు వారికి భోజన సదుపాయాన్ని కల్పించానని వెల్లడించారు. నిరుద్యోగులు, ఉద్యోగులకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానన్నారు. మంథనిలో పీజీ కళాశాల, బీఈడీ, డీఈడీ కళాశాలలు ఏర్పాటుకు, అగ్రికల్చర్ కోర్సులను అందుబాటులో తీసుకు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల టీచర్లను సన్మానించారు. నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.టీడీపీ నాయకులు అక్కపాక తిరుపతి, బాపుగౌడ్, న్యాయవాదులు సతీశ్, అంజన్న, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతురాజు సమ్మయ్య, దహగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నారాయణ, విద్యార్థి నాయకులు బెజ్జంకి డిగంబర్, అర్ల సందీప్, చిల్లపుగారి సునీల్, టీచర్ లక్ష్మి పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

రామగిరి, జనవరి 3: వరంగల్ జిల్లాలో జరిగిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీల్లో జేఎన్టీయుహెచ్ మంథని కళాశాల విద్యార్థులు జే శ్రీకాంత్, ఎస్ అఖిల్ ప్రతిభ చూపి మెరిట్ సర్టిఫికెట్ సాధించారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఇక్కడ ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్ గౌడ్, ఏవో సుమన్ రెడ్డి పాల్గొన్నారు.

టీషర్టులు పంపిణీ

పెద్దపల్లిటౌన్, జనవరి 3: ఈ నెల 4,5 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న జిల్లా క్రీడాకారులకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్ టీషర్టు(జెర్సీ)లు పంపిణీ చేశారు. ఇక్కడ పెద్దపల్లి మాస్టర్స్ అథ్లెటిక్స్ ప్రెసిడెంట్ పురుషోత్తం, కార్యదర్శి మహేందర్‌రెడ్డి, మధుసుదన్, రమేశ్, విశ్వనాథం, మేడిది కిషోర్, గోపి ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★YRG CARE రామగుండం TI ప్రాజెక్ట్ పెద్దపల్లి జిల్లాలో పనిచేయుటకు 1 ORW (Out Rich Worker) కావలెను. Qly: 10th, HIV/AIDS నివారణలో పని చేసిన 3 సం॥రాల అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం: 10,500/- TA: 1500/- Application Last Date: 6-1-2025, Email:ramagundamti@yrgcare.org సెల్: 6303172742, 9949464787
NTK-335657
PLOT FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సావిత్రీబాయి స్ఫూర్తితో ముందుకు సాగాలి

ధర్మారం : సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కొప్పుల

మంథని: సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దపల్లి : ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న కలెక్టర్

పెద్దపల్లి, జనవరి3: బాలికల విద్య కోసం సావిత్రీబాయి పూలే ఎనలేని కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని ఆమె స్ఫూర్తితో ఉపాధ్యాయులు ముందుకు సాగాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ దాసరి వేణు, అధికారులు సావిత్రీబాయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఈవో డీ మాధవి, బీసీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి జాలి రంగారెడ్డి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పీఎం షేక్ పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్, జనవరి 3 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల, జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పలు విద్యా సంస్థల్లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, ట్రైనింగ్ ఆఫీసర్లు మల్లికార్జున్, శ్రీనివాస్, గ్రంథాలయ జూనియర్ అసిస్టెంట్ ఎండీ. గఫార్, సిబ్బంది యూనుస్‌ఖాద్రి, సీహెచ్ స్వరూప, పాఠకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, జనవరి 3: పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లెక్చరర్ కంచెర్ల శ్రీలతను సన్మానించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినర్సయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి

ధర్మారం, జనవరి 3: మహిళా విద్యాభివృద్ధికి సావిత్రీబాయి పూలే ఎనలేని కృషి చేశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. ధర్మారంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, బీఆర్ఎస్ నాయకులు పూస్కూరు జితేందర్ రావు, గుర్రం మోహన్ రెడ్డి, తుమ్మల రాంబాబు ,మిట్ట తిరుపతి, పాక వెంకటేశం ,కూరపాటి శ్రీనివాస్ ,గాజుల రాజు నాడెం శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, సల్వాజి మాధవరావు, గంధం తిరుపతి, బొంగాని తిరుపతి, మోకనపల్లి రాజమ్మ, మద్దునాల వెంకటేశ్, మర్రి మమత, దేవి రాజారాం, మానుపాటి సాగర్ బానోతు శ్రీనివాస్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్మారంలోని సాయి మణికంఠ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, ఎండీ జైన రమాదేవి సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులను సత్కరించారు.

జూలపల్లి, జనవరి 3 : మండలంలోని పలు విద్యాసంస్థల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఇక్కడ హెచ్ఎంలు లక్ష్మణ్, దూస రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్యాగమూర్తి సావిత్రీబాయి

మంథని, జనవరి3: త్యాగమూర్తి సావిత్రీబాయి పూలే అని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల కళాశాలలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు సావిత్రీబాయి పూలే చరిత్ర పుస్తకాలను పంపిణీ చేసి, మహిళా అధ్యాపకులకును సన్మానించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడారు. తల్లి అనే గొప్ప అవకాశాన్ని ఏ ఆడబిడ్డ వదులుకోదని, అలాంటి మాతృత్వాన్ని సైతం లెక్క చేయకుండా దేశంలోని పేద పిల్లలంతా తన పిల్లలుగా భావించి చదువులు నేర్పించిన గొప్ప మహిళ అని కొనియాడారు. ఆయన వెంట తగరం సుమలత శంకర్ లాల్, మాజీ చైర్మన్ ఆరెపల్లి కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు

ఓదెల, జనవరి 3: మండలంలోని పలు గ్రామాల్లో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొలనూర్ జడ్పీ హైస్కూల్‌లో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాటూరి రత్నం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థినులు సావిత్రీబాయి పూలే వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమాల్లో హెచ్ఎంలు నిట్టూరి యేసుదాస్, లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జనవరి 3: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాల్వశ్రీరాంపూర్ అంగన్‌వాడీ కేంద్రానికి అదే గ్రామానికి చెందిన శివరామకృష్ణ 4 కార్నర్ బాక్సులు, బ్లాక్‌బోర్డు అందజేశారు. మల్యాల హైస్కూల్ హెచ్ఎం దివిటి సత్యలక్ష్మిని డీఈవో మాధవి ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసి సన్మానించారు. ఎంఈవో మహేశ్, ఆయా గ్రామాల హెచ్ఎం లు, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

ఎలిగేడు, జనవరి 3: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఎలిగేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను హెచ్ఎం, ఉపాధ్యాయులు సత్కరించారు. ఇక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదావరిఖని, జనవరి 3: జీడీకే-1,3 ఇంక్లైన్‌లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుక సింగరేణి బీసీ అసోసియేషన్ పిట్ సెక్రటరీ చెరుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీసీ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి యతిపతి సారంగపాణి, కోశాధికారి పూట్ల దేవాచారి, గని మేనేజర్ డీ రమేశ్, బీసీ సంఘం నాయకులు చెన్న సతీశ్, మనాల శ్రీనివాస్, పెర్క మహేందర్, ఇక్బాల్, షరీఫ్, జనగామ రాయలింగు, అంకులు, స్వప్న, కోమల మహేశ్, మచ్చ విశ్వాస్ ఉన్నారు.

సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయం వద్ద సావిత్రీబాయి పూలే జయంతిని ఆర్జీ-1 బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కోశాధికారి పూట్ల దేవాచారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ మహిళా ఉద్యోగి బారుపాటి పార్వతిని సన్మానించారు. కార్యక్రమానికి ఎం రవీందర్ రెడ్డి పాల్గొనగా, అధికారులు దేవర శ్రావణ్‌కుమార్, బంగారు సారంగపాణి, సీనియర్ అధికారులు కాపూరి శ్రీహర్ష, ఈ ప్రవీణ్, ఎస్‌బీసీఈఏ సభ్యులు ఇజ్జగిరి రాజు, కంచర్ల రమేశ్, జబ్బర్ మియా, బాసబోయిన పద్మ, హనుమాన్ దాస్, రమేశ్, మాదరవేన తిరుపతి, మేడి తిరుపతి ఉన్నారు.

పాలకుర్తి, జనవరి3: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు ఇస్మాయిల్, జాఫర్‌బేగ్, మహేశ్, బుర్రసత్యం, ప్రిన్సిపాల్ సతీశ్, ఇన్‌చార్జి లావణ్య, అఫ్జల్ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 3 : ఆర్జీ-2 ఏరియాలోని సెక్టార్-3 పాఠశాలలో శుక్రవారం సావిత పూలే బాయి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాళ్లు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా సాధికారిత, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అనే అంశాలపై పూలే బాయి చేసిన సేవలను కొనియాడారు. హెచ్ఎం సుందర్‌రావు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, జనవరి 3: కమాన్‌పూర్‌లో రాణవేన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ చిప్పకుర్తి సత్యనారాయణ, పిల్లి శేఖర్, నల్లవెల్లి శంకర్, నీలం శ్రీనివాస్ దాసరి రామస్వామి, నక్క శంకర్, పాల్గొన్నారు. ఆపిల్ కిడ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ రాజమణి, ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రామగిరి, జనవరి 3 : సెంటనరీకాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు మహిళా టీచర్లకు బుధవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, పాఠశాల డైరెక్టర్ నాగరాజుకుమారి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్, రమణారెడ్డి, కళాధర్ రెడ్డి,మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముత్తారం, డిసెంబర్ 3: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీసుమన్ సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అడవిశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు రూ. 72వేల విలువైన గ్రీన్ గార్డెన్‌ను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిగురు స్రవంతి సాగర్ వారి స్వంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. ఇక్కడ నాయబ్ తహసీల్దార్ షఫీ, సీనియర్ సహాయకులు భవానీ ప్రసాద్, ఎంఈఓ ఓదేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంథని రూరల్, జనవరి 3: గుంజపడుగు జడ్పీహెచ్ఎస్‌లో పాఠశాలలో మహిళా టీచర్లు శివలీల, సంగీత, విజయలక్ష్మిలను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంథని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

- ప్రైవేట్ దవాఖాన ఎదుట బాధిత కుటుంబం ఆందోళన

పెద్దపెల్లి టౌన్, జనవరి3: కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన ఆకుల శ్రావణ్ (20) పెద్దపల్లిలోని శ్రీ క్రిష్ణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు దవాఖాన ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. దీంతో హాస్పిటల్ యాజమాన్యం దిగివచ్చి బాధిత కుటుంబంతో ఒప్పం దం కుదుర్చుకున్నది. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పేరపల్లి గ్రామానికి చెందిన ఆకుల శ్రవణ్‌కు ప్లేట్‌లెట్స్ తగ్గడంతో శ్రీకృష్ణ దవాఖానలో గురువారం చేరాడు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపినట్లు కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపారు. ఈ విషయమై పెద్దపల్లి పోలీసులను వివరణ కోరగా, తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

సోలార్ ప్లాంటులో షార్ట్ సర్క్యూట్

జ్యోతినగర్, జనవరి 3: రామగుండం ఎన్టీపీసీలోని 10మెగావాట్ల సోలార్ ప్లాంటులో ప్లాంటులోని ఇన్వెర్టర్ గదిలో శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్లాంటులో పొగలు రావడంతో సమీప కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఎన్టీపీసీ అగ్నిమాపక సేఫ్టీ అధికారులు ఫైర్ ఇంజిన్లతో వచ్చి మంటలు ఆర్పివేశారు. ఈ ఘటనను ఎన్టీపీసీ అధికారులు గోప్యంగా ఉంచారు.

స్ట్రక్చర్ మీటింగ్‌లో సమస్యలపై చర్చ

రామగిరి, జనవరి 3: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులతో ఏరియా స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం శుక్రవారం రామగిరి అతిథి గృహంలో జరిగింది. ఏరియాకు సంబంధించి పలు అంశాలపై ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లుతో గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, బ్రాంచి సెక్రెటరీ రామచంద్రారెడ్డి, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు కోట రవీందర్, ఇతర సభ్యులు చర్చించారు. సమావేశంలో స్ట్రక్చర్ కమిటీ సభ్యులు డీటీ రావు, విజయ్ రాఘవ, భాస్కర్ రాజు, తిరుపతి, రామారావు, సాయికృష్ణ, అధికారులు శేఖర్ బాబు, రఘుపతి, శ్రీనివాసులు, కొలిపాక నాగేశ్వరరావు, రమణ, రాజశేఖర్, రాంమ్మోహన్, కాశీ విశ్వేశ్వరరావు, చంద్రశేఖర్, సుదర్శనం, రాజేంద్రకుమార్, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, రఘురాం, షబీరుద్దీన్, నాగేశ్వరరావు తదితరులున్నారు.

నిజాయతీ చాటుకున్న ఆటోడ్రైవర్

డబ్బులు అందజేస్తున్న పోలీసులు

మంథని, జనవరి 3: దొరికిన డబ్బులు పోలీసులకు అప్పజెప్పి తన నిజాయతీ చాటుకున్నాడు బోయినిపేట్‌కు చెందిన టాటా ఏస్ డ్రైవర్ అట్టెం శ్రీనివాస్ ముదిరాజ్. తాడిచెర్లకు చెందిన తాండ్ర లక్ష్మణ్ గురువారం తన స్వగ్రామానికి వెళ్లే తొందరలో మంథని బస్టాండ్ లో రూ. 45,500 ఉన్న బ్యాగు పోగొట్టుకున్నారు. అదే సమయంలో టాటా ఏస్ డ్రైవర్ అట్టెం శ్రీనివాస్‌కు ఆ బ్యాగ్ దొరికింది. ఆ బ్యాగ్‌ను నిజాయతీగా పోలీసు స్టేషన్‌లో అప్పగించగా వారు అభినందించారు. అనంతరం లక్ష్మణ్‌కు డబ్బులను అందజేశారు. కార్యక్రమంలో మంత్రపురి టాటా ఏస్ యూనియన్ అధ్యక్షుడు తీగల సమ్మయ్య, కోశాధికారి రౌతు రమేశ్, మంథని మత్స్య శాఖ అధ్యక్షుడు పోతరవేని క్రాంతి కుమార్, ఇందారపు ప్రభాకర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

రామగిరి, జనవరి 3: నాగెపల్లిలో అప్పటి మాజీ సర్పంచ్‌లు ప్లాట్లను అక్రమంగా విక్రయించడంతోపాటు మరికొన్ని ప్లాట్లను దుర్వినియోగం చేసి ప్రజాధనం వృథా చేశారని మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు జిల్లా కలెక్టర్‌తోపాటు డీపీవోలకు శుక్రవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. నాగెపల్లి గ్రామానికి గతంలో సర్పంచ్‌లుగా పని చేసిన తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, పల్లె రామ్మూర్తి ప్లాట్ల జాబితాను ట్యాంపరింగ్ చేసి బై నంబర్లతో అనర్హులకు విక్రయించారని ఆరోపించారు. తీగల సమ్మయ్య సర్పంచ్‌గా ఉన్న సమయంలో బీ-246 ప్లాటు పక్కన జీపీకి చెందిన ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి ఇతరులకు విక్రయించడంతోపాటు తాను కూడా ఇల్లు నిర్మించుకున్నాడని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టడంతో పాటు సదరు ప్లాట్లను విక్రయించిన డబ్బులు జీపీకి జమ చేయించాలని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గద్దల శంకర్ ఉన్నారు.

మద్యంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 3: బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే అనుమతి లేని డ్రోన్, డీజే సౌండ్స్‌పై ఉన్న నిషేధాజ్ఞలను కూడా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు ఈ ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు.

పరామర్శ

జూలపల్లి, జనవరి 3 : పెద్దాపూర్‌కు చెందిన గుర్రం విద్యాసాగర్ ఇటీవల మృతి చెందాడు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున రూ. 5 వేలు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు కొండపెల్లి కృష్ణమూర్తి, తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, సంకెండ్ల లక్ష్మణ్, కల్లెపెల్లి అంజయ్య ఉన్నారు.

కార్మికుల సొంతింటి కలను నెరవేరుస్తాం

గోదావరిఖని, జనవరి 3: సింగరేణి కార్మికుల చిరకాల కోరిక సొంతింటి కలను సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) నెరవేరుస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. కార్మికుల సొంతింటికి సంబంధించిన పూర్తిస్థాయి కార్యాచరణతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విన్నవించినట్లు తెలిపారు. సింగరేణిలో ఉన్న ఉద్యోగ క్వార్టర్స్, ఖాళీ క్వార్టర్స్ వివరాలతో పాటు కంపెనీ భూమి విస్తీర్ణాన్ని వివరించామన్నారు. సీఎం దృష్టికి కూడా తీసుకువెళ్తామని తెలిపారు.

డంప్ యార్డు స్థలాన్ని ఉపయోగించండి

కోల్‌సిటీ, జనవరి 3: డంపింగ్ యార్డు స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఓసీపీ-4 సమీపంలో డంప్ యార్డు కోసం సింగరేణి సంస్థ కేటాయించిన స్థలాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం గోదావరి ఒడ్డున ఉన్న హిందూ శ్మశాన వాటికను పరిశీలించారు. అంతకుముందు రామగుండంలోని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించారు.

ప్రశాంతంగా సీడీపీవో పరీక్షలు

రామగిరి, జనవరి 3: టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో స్థానిక జేఎన్‌టీయూ కళాశాలలో సీడీపీవో ఉద్యోగాలకు జరిగిన ఆన్‌లైన్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం, సాయంత్రం రెండు పేపర్లకు జరిగిన పరీక్షలో వంద మంది అభ్యర్థులకు గాను 52 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

సమాఖ్యలో అవినీతిపై అధికారుల విచారణ

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 3 : శ్రీ ఆంజనేయ సమాఖ్యలో అవినీతిపై అధికారులు విచారణ చేపట్టారు. అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా టీఎంసీ మౌనిక, సీవోలు ఊర్మిళ, శ్వేత శుక్రవారం కాలనీలోని సోమవారం వారసంత సమీపంలో సమైక్య సభ్యులతో సమావేశమయ్యారు. 16సంఘాల నుంచి సభ్యులు రాకపోవడంతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టలేకపోయామని టీఎంసీ పేర్కొన్నారు. గతంలో పని చేసిన ఆర్పీ సమాఖ్య నుంచి రూ. 7లక్షలు, సంఘాల నుంచి రూ. 5లక్షల అవినీతికి పాల్పడగా ఆమెను తొలగించారు. దాంతో అప్పటి నుంచి నేటి వరకు ఇద్దరు ఆర్పీలు ఏలాంటి పని చేయకున్నా, కార్యవర్గ తీర్మానం లేకుండానే జీతాలు పడినట్లు పేర్కొన్నారు.

నేడు జిల్లా స్థాయి సాంఘికశాస్త్ర ప్రతిభా పరీక్ష

పెద్దపల్లి కమాన్, జనవరి 3 : జిల్లా విద్యాశాఖ -సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని పదో తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించనున్నట్లు ఫోరం జిల్లా అధ్యక్షుడు మార రమేశ్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజనర్సు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మండల స్థాయిలో నిర్వహించిన పరీక్షలో ప్రతిభ చూపిన వంద మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలో పాల్గొనున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కల్యాణమండపంలో ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు నిర్వహించే పరీక్షకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి విద్యార్థులు హాజరువుతున్నారని తెలిపారు.